# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
9 జులై 2024

తెలంగాణ ప్రాంతీయం




### ప్రభుత్వ పథకాలు 100శాతం లబ్ధిదారులకు అందేలా

# అధికారులు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



**నల్గొండ బ్యూరో,జూలై 8 (నినాదం న్యూస్):** అన్ని ప్రభుత్వ పథకాలు నూటికి నూరు శాతం లబ్ధిదారులకు అందేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో ఆయన వివిధ అంశాలపై సమీక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి శాఖకు కొన్ని లక్ష్యాలను నిర్దేశించిందని, ఆ లక్ష్యాల సాధనకు కృషి చేయడంతో పాటు, ఎప్పటికప్పుడు ప్రభుత్వం ప్రకటించే ప్రాధామ్య పథకాలు సైతం యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తూ సాధ్యమైనంతవరకు ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా అధికారులందరూ మండలాల ప్రత్యేక అధికారులుగా ఉన్నందున వీలైనంత ఎక్కువ సేవలు ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి వాటిపై దృష్టి కేంద్రీకరించాలని, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేయాలని, అంగన్వాడి కేంద్రాలను సైతం తనిఖీ చేయాలని చెప్పారు. పెన్షన్లు తదితర లబ్ధి కోసం వచ్చిన వారితో మంచిగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించేందుకు చూడాలని తెలిపారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులన్నింటిని జాప్యం లేకుండా పరిష్కరించాలన్నారు. వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభమైనందున ప్రతి శాఖకు కేటాయించిన లక్ష్యాన్ని చేరుకునేలా మొక్కలు నాటాలని అన్నారు. మండల స్థాయి, గ్రామస్థాయిలో పారిశుధ్య కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు నిర్వహించాలని అన్నారు. ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని చెప్పారు. అలాగే ఆసుపత్రిలో సదరం క్యాంపును నిబంధన ప్రకారం నిర్వహించాలని, ఇందుకుగాను అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అవసరమయ్యే సౌకర్యాలు కల్పించడమే కాకుండా, రైతు భరోసా అందేలా చూడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు షెడ్యూల్ నిర్దేశించినందున ఆ షెడ్యూల్ ప్రకారం ఆయా శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని కార్యాలయాలలో శానిటేషన్, తాగునీరు ,టాయిలెట్లు సక్రమంగా నిర్వహించాలని, అవసరమైతే స్కావెంజర్స్ ను ఏర్పాటు చేసుకొని కార్యాలయాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకునే బాధ్యత సంబంధిత శాఖల అధిపతులపై ఉందని అన్నారు. కోర్టు కేసులను పెండింగ్లో ఉంచవద్దని, ఎప్పటికప్పుడు పరిష్కరించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అప్పీల్ కి వెళ్లాలని -మిగతా 2లో

### పురుషులతో సమానంగా మహిళలు

# చదువుకున్నప్పుడే సమాజాభివృద్ధి

**-రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్గొండ బ్యూరో, జూలై 8 (నినాదం న్యూస్): పురుషులతో సమానంగా మహిళలు చదువుకున్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం అయన నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రంపల్లి లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "భేటీ బచావో బేటి పడావో" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .బాలికలు చదువుకున్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందని, అందువల్ల ఆడపిల్లలను,మహిళలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రత్యేకించి బాలికలకు, మహిళలకు కల్పించాల్సిన హక్కులను వారు పొందే విధంగా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. చదువుతోపాటు, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లాలో పూర్వపు కలెక్టర్ ప్రస్తుతం ఆర్ అండ్ బి శాఖ సెక్రెటరీ దాసరి హరిచందన ట్రాన్స్ జెండర్ల అభివృద్ధి కోసం స్వయం ఉపాధి కల్పించే నిమిత్తం వారికి శిక్షణ కార్యక్రమాలు ఇచ్చి వారి కాళ్ళపై వారు నిలబడేలా చేసేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఎస్వీజీ రెడ్డి తన స్వంత నిధులు సుమారు 30 నుండి 40 లక్షల రూపాయల వ్యయంతో హోటల్ నిర్మాణం చేసి ఆ హోటల్లో ట్రాన్స్ జెండర్లు పనిచేసేందుకు అవకాశం కల్పించడం సంతోషమని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ట్రాన్స్ జెండర్స్ అందరికీ వారు స్వయం ఉపాధి పొంది వారి కాళ్ళ పై వారు నిలబడేలా అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి నల్గొండ జిల్లా లో శిక్షణ పొందిన ట్రాన్స్ జెండర్స్ కు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయాన్ని ప్రకటించడమే కాకుండా ,వాటిని అందజేశారు. ట్రాన్స్ జెండర్లకు స్వయం ఉపాధిలో భాగంగా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను సైతం అప్పజెప్తామని తెలిపారు. ట్రాన్స్జెండర్లను అందరితో సమానంగా చూడాలని, వారి హెల్త్ విషయంలో సైతం జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు .ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళకు వారి హక్కుల పట్ల విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.ట్రాన్సజెండర్ల సంక్షేమంలో భాగంగా ఢిల్లీలో సైతం తన వంతు



కృషిని చేస్తానని తెలిపారు.ఆర్ అండ్ బి సెక్రటరీ దాసరి హరిచందన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో తాను కలెక్టర్ గా పని చేసిన సమయంలో అనేక మంది ట్రాన్స్ జెండర్స్ భిక్షాటన చేస్తూ ఆధార్ కార్డులు, గుర్తింపు కార్డులు లేక ఇబ్బందులు పడేవారని, వారి కాళ్ళ మీద వారు నిలబడేలా స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో వారికి శిక్షణ కార్యక్రమాలను ఇప్పించడం జరిగిందని తెలిపారు. వారికి మహిళా శక్తి క్యాంటీన్లు, ఇతర స్వయం ఉపాధి పనులను అప్పగిస్తే ఆర్థికంగా వారు పైకి ఎదుగుతారని, భిక్షాటన చేయాల్సిన అవసరం లేదని తెలిపారు. మహిళలు వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా వారు ఉపయోగించిన సానిటరీ నాప్కిన్లను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా -మిగతా 2లో

### ఆగస్టు 3 వరకు

# ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు ఆహ్వానం

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- ఔత్సాహికులు 9100678543 నంబర్‌కు వాట్సప్ లో వివరాలు పంపాలి.
- ఐడిఓసి కార్యాలయంలోఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జులై 08 నినాదం న్యూస్ :** ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఔత్సాహికులు తమ ఆవిష్కరణల వివరాలు ఆగస్టు 3వ తేదీ వరకు పంపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఇంటింటా ఇన్నోవేషన్ 2024 పోస్టర్ ను ఆవిష్కరించారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశం -మిగతా 2లో

# వ్యాపారులు నిబంధనలు పాటించాలి

**జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్**




**జగిత్యాల:** ట్రాఫిక్ సమస్యలు తలెత్తేలా దుకాణ తాలూకు సామాగ్రిని బయట ఉంచరాదని జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్ అన్నారు. జగిత్యాల పట్టణ వ్యాపార వాణిజ్య సముదాయాల వర్తక సంఘం భవనంలో జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్ వేణుగోపాల్ ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జగిత్యాల పట్టణంలో వ్యాపారాలు నిర్వహించే వర్తకులకు ముఖ్యంగా దిశా నిర్దేశం చేస్తూ వారి దుకాణాల ముందు వారికి సంబంధించిన ఐరన్ బోర్డ్స్ గాని దుకాణంకి సంబంధించిన ఫ్లెక్సీలు, వ్యాపారులు వస్తువులను లేదా అమ్మకానికి పెట్టిన ఇతరత్రా సామాగ్రిని రోడ్ల పైన పెట్టడం వలన రోడ్లు ఇరుకుగా మారి రోడ్డుపైన వెళ్లే వాహనదారులకు, ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారుతుందని తెలిపారు. ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున ఎవరు కూడా రోడ్ల పైన ఇలాంటి ఫ్లెక్సీలను పెట్టరాదని సూచించారు. వారి దుకాణాల ముందు వెహికల్స్ ని సరైన పద్ధతిలో పార్కింగ్ చేయించుకోవాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల వ్యాపార వాణిజ్య సముదాయ సంఘ సభ్యులు, వర్తకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జులై 08 నినాదం న్యూస్ :** నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఎడతెరిపి లేకుండా నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల నీటి ప్రవాహంతో పొంగిపొర్లే అవకాశం ఉందని, ప్రజలు పొంగిపొర్లుతున్న వాగులు దాటకుండా నియంత్రణ పాటించాలని అన్నారు. అలాగే శిధిలావస్థలో ఉన్న ఇండ్లు, వంగిన విద్యుత్ స్థంబాలు, వంగిన చెట్లుతో జాగ్రత్తగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఏదైనా సహాయతకు సంబంధిత ఎంపీడీవో లేదా ఎమ్మార్వో కార్యాలయంలో సంప్రదించాలని ఆయన ప్రజలకు సూచించారు.

## బాధితులకు సత్వర న్యాయం అందేలా పనిచేయాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

### -ప్రజా దివాస్ కార్యక్రమంలో 19 ఫిర్యాదులు స్వీకరణ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 08 నినాదం న్యూస్ :** ప్రజలకు సత్వర న్యాయం అందేలా పోలిసు అధికారులు, సిబ్బంది పనితీరు ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 19 పిటిషన్లు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఎస్పి ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. ప్రజా దివాస్ ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో రిపోర్ట్ అందించాలని ఎస్పి పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూడాలన్నారు.

## కేసముద్రంలో రైళ్ల హాల్టింగ్ కోసం వినతి...

### -భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్



**కేసముద్రం,జూలై 8, (నినాదం న్యూస్):** కేసముద్రం రైల్వే స్టేషన్ లో పద్మావతి ,షిర్డీ ఎక్స్ప్రెస్ రైళ్ల పునరుద్ధరణ , మణుగూరు,ఇంటర్ సిటీ ఎక్స్ప్రెస్ లకు నూతనంగా హాల్టింగ్ ఇవ్వాలని కోరుతూ సోమవారం భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్ ఢిల్లీలోని రైల్ భవన్ లో రైల్వే మంత్రి సోమన్నను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైల్వే మంత్రి సోమన్న సానుకూలంగా స్పందించినట్లు వోలం శ్రీనివాస్ తెలిపారు.

### ఆగస్టు 3 వరకు

# ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు ఆహ్వానం

**మొదటి పేజీ తరువాయి....** ఔత్సాహికులకు చక్కటి వేదికగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్రంలో ఇన్నోవేషన్, సృజనాత్మకతను ప్రోత్సహించడానికి, తెలంగాణలోని మొత్తం 33 జిల్లాలు ఒకేసారి ఆయా జిల్లాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శనను నిర్వహిస్తున్నాయని, ఈ ప్రదర్శన జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు , సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు మొదలగునవి అంగీకరించబడతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన 6 వాక్యాలు, 2 నిమిషాల నిడివి గల వీడియో, ఆవిష్కరణ యొక్క 4 ఫోటోలు, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయసు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను 9100678543 నంబర్ కు వాట్సాప్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ ఆగస్ట్ 3 వరకు ఉందన, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత 5 ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని ఆయన తెలిపారు.అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ శ్రీనివాస్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డిఆర్డిఓ నరేష్, డిపిఓ నారాయణరావు, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఉద్యానవనా ధికారి సంజీవరావు, సీపీఓ శామ్యూల్, సంక్షేమ అధికారి అవంతి, పిఆర్ఈఈ దిలీప్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాలు 100శాతం లబ్ధిదారులకు అందేలా

# అధికారులు కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి....** సూచించారు. కోర్ట్ కేసులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ ప్రజావాణి సందర్భంగా సోమవారం జిల్లా స్థాయిలో ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని, మండల స్థాయి ప్రజావాణి ఫిర్యాదులు జిల్లా కేంద్రానికి రాలేదని ,కొత్తవి వచ్చాయని, పాఠశాలలో అడ్మిషన్లు తదితర అంశాలపై వచ్చాయని తెలిపారు. అదే విధంగా అన్ని కార్యాలయాలను తనిఖీ చేసి పారిశుద్ధాన్ని పరిశీలించడం జరిగిందని ,గతానికి ఇప్పటికే ఎంతో మార్పు వచ్చిందని ,వచ్చే వారం నాటికి పూర్తిస్థాయిలో మార్పు కనిపిస్తుందని తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిన్నపిల్లలకు డయేరియా వంటి వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆస్పత్రులలో అందుబాటులో ఉంచాల్సిన మందులు, తదితర వాటిపై సమీక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర ,స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ డి రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు సమ్మిళిత సమావేశానికి హాజర య్యారు.

### పురుషులతో సమానంగా మహిళలు

# చదువుకున్నప్పుడే సమాజాభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి....** ఎలా వాడాలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 179 మంది ట్రాన్స్జెండర్లు ఉండగా, వారిలో 110 మందికి శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి చర్యలు తీసుకోవడం సంతోషమని, వారికి ఎలాంటి వడ్డీ లేకుండా బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు ఇచ్చి ప్రైవేటు, ప్రభుత్వ సెక్టార్లలో ఉపాధి కల్పించేందుకు ప్రోత్సహిస్తామని తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ శిశు సంరక్షణ అందరి బాధ్యతని, ప్రత్యేకించి బాలికలను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మహిళా శిశు సంక్షేమ జిల్లా అధికారి సక్కుబాయి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ వెంకట్ రెడ్డి ,ఎస్పీజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో ఒకరికి డెంగ్యూ వ్యాధి



**సుల్తానాబాద్, జూలై 08 (నినాదం న్యూస్):** మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ వార్డులో ఒక రికి డెంగ్యూ వైరస్ నిర్ధారణ కావడంతో వైద్యాధి కారులు అప్రమత్తమయ్యారు.సుల్తానాబాద్మం డలం గర్రెపల్లి పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ అను దీప్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మున్సిపల్ ప రిధిలోని తొమ్మిది వార్డు సందర్శించారు.ఒక యువకుడికి హైదరాబాదులో జ్వరం రావడం తో వారిని కరీంనగర్ లో వైద్య పరీక్షలు నిర్వ హించగా డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ అయినది. దీంతో అప్రమత్తమైన అధికారులు వారి ఇంటి పరిసరాలలో మున్సిపల్ సిబ్బందిచే దోమల మందు స్ప్రే చేయించారు.అలాగే వైద్య సిబ్బం ది వార్డ్ లో ఇంటింటా తిరుగుతూ ఫీ వర్ సర్వే చేశారు. ఈ సందర్భంగా పరిసరాలలో పరిశుభ్రం గా ఉంచుకోవాలి అని సూచించారు.అదే విధం గా వాటర్ కంటైనర్లో ఉన్న నీరు నిల్వలను తొ లగించారు.అలాగే గుంతల్లో నీరు నిల్వ ఉన్నచో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ,మలేరియా వ్యా ధులు వ్యాపిస్తాయని ప్రజలకు చెప్పారు.అనం తరం డెంగ్యూ,మలేరియా,ఇతర వ్యాధులు ని వారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ వెంకట రెడ్డి,ఏఏ న్ఎం సరస్వతి,ఆశాలుమరియమ్మ,రమాదేవి, స్వప్న,బి రమాదేవి పాల్గొన్నారు.

# వ్యవసాయబావిలో మృత దేహం లభ్యం

**మంథని జూలై 8 నినాదం న్యూస్ :** ముత్తారం మండలం పారుపల్లి కి వెళ్లి దారిలో రోడ్డు పక్కన గుర్రాల వాగు వద్ద దుండ్ర రవీందర్ అనే రైతు గాజు బావిలో మహిళా మృతదేహన్ని చూడగా పోలీసులకు సమాచారం అందించగా వెంటనే పోలీస్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ మధుసూదన్ రావు తాళ్ల సహాయంతో మృతదేహాన్ని బయటికి తీశారు. పచ్చ చీరను చూసి మహిళా మృతదేహంగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఆన్ లైన్లో ఫిర్యాదు చేసే అవకాశం

### - పెద్దపల్లి ఎస్ఈ సుదర్శన్

పెద్దపల్లి ప్రతినిధి,జులై 8( నినాదం న్యూస్ ): జిల్లా ప్రజలు తమ విద్యుత్ సమస్యలను ప్రజావాణి కార్యక్రమంలోనే కాకుండా ఆన్లైన్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని ఎన్పీడీసీఎల్ పెద్దపల్లి ఎస్ఈ బొంకురి సుదర్శన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఈ, ఏఈ., ఏడిఈ, డీఈ. కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించిన విద్యుత్ ప్రజావాణిలో 31 ఫిర్యాదులు రాగా 25 పరిష్కరించామని తెలిపారు. కరెంటు బిల్లు కట్టిన కూడా బిల్లు ఎఫెక్ట్ కాని వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కరెంట్ బిల్లులు కింది భాగంలో ఉండే అధికారుల నెంబర్లకు ఫోన్ చేసి సమస్య పరిష్కరించుకోవాలని తెలిపారు. ఆన్లైన్లో ఫిర్యాదు చేయడానికి మొబైల్ యాప్ అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. టీజీ ఎన్పీడీసీఎల్ యాప్ ప్లే స్టోర్ నుంచి డౌన్ లోడ్ చేసుకొని వినియోగదారులు తమ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు

# కాంగ్రెస్‌లో రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయ నాయకుడు

**మునగాల,జులై 8 (నినాదం న్యూస్):**
మునగాల మండల కేంద్రంలోని పద్మావతి మహిళా పార్క్ వద్ద సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హాయంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. ప్రజలకు ఉచిత వైద్యం కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం, 108



అంబులెన్సులు ప్రజలకు ఎంతగానో సేవలందిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయ నాయకుడని కొనియాడారు. ప్రజా శ్రేయస్సుకోసం మీరు చూపిన మార్గం మాకు శిరోధార్యం. జీవితాంతం మీరు పాటించిన క్రమశిక్షణ, చేసిన కఠోర శ్రమ, రాజకీయాల్లో మీరు చూపిన ధైర్యసాహసాలు మాకు మార్గం. మీ ఆశయాల సాధనే లక్ష్యంగా, కోట్లాది కుటుంబాల క్షేమమే ధ్యేయంగా%ొ% చివరివరకూ మా కృషి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, కాసర్ల శ్రీనివాస్,ఎలక నరేందర్ రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్, కొమ్ము ఈదారావు,రషీదు, వేనేపల్లి వీరబాబు, చింతకాయల ఉపేందర్, చెక్క కిషోర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటికీ ప్రజల గుండెల్లో వైఎస్సార్ పదిలం

**-ఆయన సేవలు మరువలేనివి: ఖమ్మం ఎంపీ**
**-కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో మహానేతకు రఘురాం రెడ్డి ఘన నివాళి**

**పాలేరు /కూసుమంచి జూలై 8(నినాదం న్యూస్):**
తన సంక్షేమ పథకాలతో అట్టడుగు నుంచి అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చిన ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర రెడ్డి నేటికీ ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నారని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. మహానేత 75వ జయంతిని పురస్కరించుకుని సోమవారం తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంప్ కార్యాలయాల్లో, కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి.. జోహార్ వైఎస్సార్ అంటూ ఘన నివాళులు అర్పించారు. మంత్రి పొంగులేటి ఖమ్మం క్యా%శీ%ప్ కార్యాలయంలో ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో కలిసి ఎంపీ రఘురాంరెడ్డి కాంగ్రెస్



నేతృత్వంలో ప్రజా సంక్షేమ పాలన మన రాష్ట్రంలో సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో.. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఎంపీపీలు శ్రీనివాస్, మంగీలాల్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, రామ సహాయం మాధవి రెడ్డి, కాంగ్రెస్ కూసుమంచి మండల నాయకులు, శ్రేణుల నడుమ కేక్ కట్ చేశారు. లిఅనంతరం ఆయా కార్యక్రమాల్లో.. కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి ఎంపీ మాట్లాడుతూ.. దివంగత నేత వైఎస్సార్ రెండు దఫాల ముఖ్యమంత్రి పదవిలో ఉన్నప్పుడు కేవలం ఆరున్నర ఏళ్ళ లోనే ఉమ్మడి రాష్ట్రానికి ఎంతో చేశారని గుర్తుచేసుకున్నారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్మెంట్, 108 వంటి ప్రతిష్ఠాత్మక పథకాలతో పేదల కలను సాకారం చేశారని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులతో రైతన్నలకు అండగా నిలిచారని చెప్పారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ఆ దివంగత మహానేత వైయస్సార్ పేరు నిలిపేలా, ఆయన స్ఫూర్తి నింపేలా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి, ఇతర మంత్రివర్గం అధ్యక్షులు మట్ట గురవయ్య, నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, హాఫీజుద్దీన్, బజ్జూరి వెంకటరెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కొప్పుల చంద్ర శేఖర్ రావు, కొత్తా సీతారాములు, లింగాల రవికుమార్, మలీదు వెంకటేశ్వర్లు, పద్మజా రెడ్డి, శ్రీ కళా రెడ్డి, ఏనుగు వెంకటరెడ్డి, భీష్మ చారి, లింగారెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, రమాదేవి, బాణాల లక్ష్మణ్, తిరుపతమ్మ, మాదాసు ఉపేందర్, పెంద్ర అంజయ్య, వెంపటి రవి, రామిరెడ్డి, చల్లా రామకృష్ణారెడ్డి, మొగిలిచర్ల సైదులు, తుపాకుల వెంకన్న, నరసింహారావు, తోట ప్రసాద్, చింతమల్ల గురుమూర్తి, మెండె వెంకటేష్ యాదవ్, యువనేత గోపి, కాంపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ములుకనూరులో వైఎస్సార్ జయంతి వేడుకలు

**భీమదేవరపల్లి జూలై 8 (నినాదం న్యూస్) :**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 75వ జయంతి హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో వైఎస్ జయంతి జరుగగా నాయకులు ఆయన సేవలను స్మరించుకున్నారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలయ్య మాట్లాడుతూ.. వ్యక్తిత్వం ఎందరికో ఆదర్శమని, రాజకీయాల్లో ఇచ్చిన మాటకు కట్టుబడిన మహానేత వైఎస్సార్ అని కొనియాడారు. పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న వైఎస్సార్ స్ఫూర్తితో హత్ సే హాత్ జోడో యాత్ర చేసానని రాహుల్ గాంధీ ప్రకటించడం వైఎస్సార్ గొప్పతనానికి నిదర్శనమన్నారు. రాజశేఖర్ రెడ్డి 2004 మే 14న తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి, ఉచిత విద్యుత్, పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిల రద్దుపై తొలి, మలి సంతకాలు చేసి ప్రజలకు



మరింత దగ్గరయ్యారని అన్నారు. అది మొదలు ఎన్నో ప్రజా ప్రయోజన పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసారని గుర్తుచేసారు. ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం వంటి పథకాలు ఆయనను చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేలా చేసాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆదరి రవీందర్, మాజీ వైస్ ఎంపిపి మాడుగుల ఎల్రా, చిదురాల స్వరూప, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, మాజీ ఎంపిటిసి బొల్లంపల్లి రమేష్, పొన్నాల మురళి, బొల్లంపల్లి షడ్రేక్, గట్టు ప్రభాకర్, పూర్ణచందర్, పోల్సాని గోపాల్ రావు, కొమురయ్య, కుమారస్వామి, సతీష్, కళావతి, స్వర్ణలత, మంజుల, శారదా, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం ఉద్దేశ్యమే ప్రజావాణి కార్యక్రమం



**అల్వాల్, జూలై 8 (నినాదం న్యూస్):**
అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి లో భాగంగా నాలుగు ఫిర్యాదులు అందాయని, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. 133 మచ్చ బొల్లారం డివిజన్ కాలనీల జేఏసీ చైర్మన్ మన్మధ రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రంలో అందజేశారు. కాశిపురం లోని ప్రభుత్వ భూమిని( పార్కు) ను భూ కబ్జాదారులు రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రయత్నాలు జరుగుతున్నా యని, రిజిస్ట్రేషన్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ కాకుండా బ్లాక్ లిస్టులో పెట్టాలని జిహెచ్ఎంసి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అభివృద్ధిపరిచి, కాలనీ వారికి అందుబాటులో తేవాలని వారు వినతి పత్రం అందజేశారు. సాంట్ మైకేల్ స్కూల్ వద్ద స్కూల్ పిల్లలు, వారి తల్లిదండ్రులు ఒకేసారి జమ కావడంతో ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం హెచ్ ఆర్ కాలనీ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, నవీన్ కుమార్, బుచ్చిరెడ్డి, మోహన్రావు ,తిరుపతిరెడ్డి, విష్ణు, రెహమాన్, రమేష్ రావు, తేజ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్నకొండలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



**చొప్పదండి జులై 8(నినాదం న్యూస్):**
ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆర్నకొండలోని వైఎస్సార్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా వైఎస్సార్ రైతాంగానికి, పేదలకు చేసిన సేవలను ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లాల ఆదిరెడ్డి, జక్కుల అనిల్ కుమార్, గడమల్ల గంగారాం,మచ్చ రమేష్, ఇరుకుల్ల సంతోష్.ఎల్లల సంతోష్ రెడ్డి,పిట్ట కనకయ్య.ఇరుకుల్ల అరుణ్, జనార్దన్, రాజశేఖర్ రెడ్డి, బండారి రమేష్.కాటం రాములు చాతర్ల ప్రేమ్.పాల్గొన్నారు.

# మృతుల ఇళ్లకు వెళ్లి నివాళులర్పించిన ఎంపీ రఘురాం రెడ్డి

**-సూర్యనారాయణ రెడ్డి, మూడు శివ కుటుంబాలకు పరామర్శ**



**పాలేరు జూలై 8(నినాదం న్యూస్):**
లికూసుమంచి: మండలం అనారోగ్య కారణాలతో ఈశ్వర మాదారంలో మృతి చెందిన మాజీ సర్పంచ్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి తండ్రి రంగారెడ్డి మృతదేహాన్ని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి సోమవారం సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి, ఇతరులను ఈ సందర్భంగా ఓదార్చారు. ఇదే మండలంలో బురాన్ గుట్ట తండాలో మూడు శివ సతీమణి అంకిత మృతి చెందగా ఆమె మృతదేహాన్ని ఎంపీ సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# కేంద్రం బిఎస్ఎనఎల్ సేవలను 4జి,5జిగా ప్రారంభించాలి



**కరీంనగర్, జులై 8(నినాదం న్యూస్):** రిలయన్స్ జియో, ఎయిర్టెల్ కంపెనీలు తమ టారిఫ్ పెంపుదలతో సామాన్య ప్రజల నడ్డి విరగనున్నది. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పెంచిన ధరలను తగ్గించాలి. సామాన్య ప్రజల కోసం తక్కువ ధరలతో చౌకగా ఉండేలా బీసనల్ సంస్థ కు 4జి, 5జి సేవలను వెంటనే ప్రారంభించేలా చూడాలని ఈ రోజు ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జిల్లా కార్యదర్శి బిఎస్ఎన్ఎల్ ఏంప్లైస్ యూనియన్ ఎస్ సత్తయ్య కొరరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రముఖ ప్రైవేట్ టెలికాం కంపెనీలు అయిన రిలయన్స్ జియో, ఎయిర్టెల్ రెండూ తమ టారిఫ్లను భారీగా పెంచాయి. రిలయన్స్ జియో తన టారిఫ్ను 12% నుండి 25%కి పెంచగా, ఎయిర్టెల్ తన టారిఫ్ను 11% నుండి 21%కి పెంచింది. మీడియా నివేదికల ప్రకారం, ఈ టారిఫ్ పంపుల ద్వారా, ఈ కంపెనీల మేనేజ్మెంట్స్ రూ. 20,000 కోట్ల అదనంగా లాభం పొందుతాయి. ఈ ఛార్జీలు పెంపుదల సామాన్య ప్రజలను తీవ్రంగా దెబ్బతీస్తుందనడంలో సందేహం లేదు.ప్రైవేట్ కంపెనీలు తమ టారిఫ్లను ఇంత భారీగా పెంచడానికి వారికి తమ లాభాపేక్ష తప్ప ఎటువంటి కారణం ఉండదు ప్రజల సంక్షేమము వారికి అవసరమే లేదు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రిలయన్స్ జియో రూ. 20,607 కోట్ల నికర లాభాన్ని ఆర్జించగా, అదే సమయంలో ఎయిర్టెల్ రూ. 7,467 కోట్ల నికర లాభాన్ని ఆర్జించడం గమనార్హం. అందువల్ల, సామాన్య ప్రజల నడ్డి విరగదీసి ఇటువంటి భారీ టారిఫ్ పెంపు పూర్తిగా అసంబద్ధమైనది. టెలికాం రంగంలో బిఎస్ఎన్ఎల్ ప్రభుత్వ రంగ సంస్థ ప్రవేశించిన తరువాతనే కమ్యూనికేషన్ ధరలు ప్రజలందరికి అందుబాటులోకి వచ్చినాయి. గతంలో బీసనల్ నుండి పోటీకారణంగా, ప్రైవేట్ టెలికాం కంపెనీలు తమ టారిఫ్లను పెంచకుండా తక్కువ ధరలకే ఇవ్వవలసి వచ్చినాయి. అయితే, ఇప్పుడు సీన్ మారిపోయింది. ఆ కంపెనీలకు ప్రయోజనం చేకూర్చేందుకు బీసనల్ కంపెనీకి గత 8 సంవత్సరముల నుండి 4జి,5జి సర్వీస్ లు ఇవ్వకుండా ప్రభుత్వం అడ్డుకొన్నది. ఈ దేశంలో నున్న 140 కోట్ల మంది ప్రజల ప్రయోజనాల కొరకు బీసనల్ కంపెనీ ఉండాలిసిన అవసరం చాలా వున్నది. తక్షణమే బీసనల్ కంపెనీ కి 4జి /5జి సర్వీసులు అందుబాట లోనికి రావాలి. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలి. ప్రైవేట్ కంపెనీలు అయిన జియో, ఎయిర్టెల్ సంస్థలు అధిక టారిఫ్ బారి నుండి ఈ దేశ ప్రజలను కాపాడడానికి బీసనల్ ప్రభుత్వరంగ సంస్థకి 4జి,5జి సర్వీసులను తక్షణమే కలిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పంచాయతీ సెక్రెటరీని పరామర్శించిన వొడితల ప్రణవ్



**జమ్మికుంట, జులై 8 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామపంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న గుడి మనోహర్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ సోమవారం ఆయనను పరామర్శించారు. హుజురాబాద్ మండలంలోని పెద్ద పాపయ్య పల్లి గ్రామంలో మనోహర్ రెడ్డి ఇంటికి సోమవారం ప్రణవ్ వెళ్లి ప్రమాదం జరిగిన తీరును తెలుసుకొని జాగ్రత్తగా ఉండాలని ఏదైనా అవసరం ఉంటే తనను కలవాలని మనోహర్ రెడ్డికి తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విలాసాగర్ పంచాయతీ సెక్రెటరీ మనోహర్ రెడ్డి తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పని చేస్తున్నారు.

## కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జులై 08 నినాదం న్యూస్ :** నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఎడతెరిపి లేకుండా నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల నీటి ప్రవాహంతో పొంగిపొర్లే అవకాశం ఉందని, ప్రజలు పొంగిపొర్లుతున్న వాగులు దాటకుండా నియంత్రణ పాటించాలని అన్నారు. అలాగే శిధిలావస్థలో ఉన్న ఇండ్లు, వంగిన విద్యుత్ స్థంబాలు, వంగిన చెట్లుతో జాగ్రత్తగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఏదైనా సహాయతకు సంబంధిత ఎంపీడీవో లేదా ఎమ్మార్వో కార్యాలయంలో సంప్రదించాలని ఆయన ప్రజలకు సూచించారు.

## తొర్రూరు గోశాల దుస్థితిపై అధికారులు విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి



**తొర్రూరు జులై 8 (నినాదం న్యూస్):** తొర్రూరు పట్టణ కేంద్రంలోని గోశాలలో జరుగుతున్న అక్రమాలు గోవులు సంరక్షణ లేకుండా గోవులను హింసిస్తున్న పరిస్థితులపై అధికారులు విచారణ జరిపి బాధితులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తొర్రూరు గోశాల వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తొర్రూరు పట్టణంలో ఉన్న గోశాల లో గోవులు వర్షానికి తడిసి,ఎండకు ఎండుతూ సరియైన వసతులు లేక తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నాయవి గోశాల నిర్వాహకులు తక్షణమే రాజీనామా ఇస్తేనే నూతన కమిటీని ఎన్నుకునే అవకాశాలు ఉంటాయని.. గోమాతలను కాపాడలని సాధు సంతులు సోమవారం తొర్రూరు పట్టణంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి గెస్ట్ హౌస్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గోశాల వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తొర్రూరు గోశాల దుస్థితి పై అధికారులు స్పందించి నిర్వాకులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోశాల అకౌంట్ లో లక్షల రూపాయలు ఉన్నప్పటికీ గోమాతల సంరక్షణ కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా గోమాతల సంరక్షణ కోసం కాకుండా కేవలం వ్యాపార ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా గోశాల నిర్వాహకులు తక్షణమే స్పందించి గోమాతల సంరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సాధు సంతుల ఆగ్రహానికి గురి కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వామి అరిహెూం, స్వామి అతిదేశ్వర పర్వత స్వామి, నాగనందగిరి స్వామి, వెంకటదత్తానంద స్వామి, దేవకీ మాతాజీ, పద్మ మాతాజీ, రాష్ట్రీయ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు మండల భూపాల్, రణధీర్,సర్వజీ మాతాజీ,భూలక్ష్మీ మాతాజీ, నాగాసాధువు, జ్ఞాన ప్రసూనానంద మాతాజీ లతో పాటు వివిధ మఠాలకు చెందిన స్వామీజీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ఆత్మహత్యకు కారకులపై కేసు నమోదు చేయాలి



**భీమదేవరపల్లి జూలై 08 (నినాదం న్యూస్):** అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకుడైన సీఐ జితేందర్ రెడ్డి, బాధ్యులైన కానిస్టేబుళ్ల పై హత్యా నేరం తో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ముల్కనూరులో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర పోలీస్ శాఖలో కుల వివక్ష సిగ్గుచేటని విమర్శించారు. ఎస్సై ఆత్మహత్య కేసును పారదర్శకంగా విచారణ జరిపి, బాధ్యులైన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సై కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు రూ.5 కోట్లు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, పిల్లల చదువులు ప్రభుత్వమే భరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిచో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డీజీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కవ్వా లక్ష్మారెడ్డి, డ్యాగల సారయ్య, ఎదులాపురం తిరుపతి, చెప్యాల ప్రకాష్, మాట్ల వెంకటస్వామి, కండె సుధాకర్, రేణికుంట్ల బిక్షపతి, ముప్పు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయానికి చేయూతనిస్తా

**-ఆవాస పాఠశాలకు సోలార్ ప్లాంట్ మంజూరు చేస్తా**

**-కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసిన ఆవాస విద్యాలయ కమిటీ**



**జమ్మికుంట, జూలై 8 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని కేశవ పురంలో గల శ్రీ విద్యారణ ఆవాస విద్యాలయం గత 47 సంవత్సరాలుగా విలువలతో కూడుకున్న విద్యను అందిస్తూ, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ, విద్యార్థులకు శారీరకంగా, మానసికంగా ధైర్యాన్ని అందిస్తూ, దేశ సంరక్షణకై శిక్షణ ఇస్తున్న సంస్థ శ్రీ విద్యారణ ఆవాస విద్యాలయం అని, అలాంటి సంస్థకు తక్షణమే "సోలార్ ప్లాంట్" కు కృషి చేస్తానని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. సోమవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసిన శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం కమిటీ సభ్యులు. సభ్యుల కోరిక మేరకు ఆవాస విద్యాలయానికి సోలార్ ప్లాంట్ ను అందజేస్తానని విద్యార్థుల భవిష్యత్తు కొరకు తన వంతు సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానని కమిటీకి మంత్రి సంజయ్ మాట ఇచ్చినట్లు కమిటీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తేలరాజమౌళి గారు, ప్రబంధకారిణి అధ్యక్షులు ముక్క జితేందర్ గుప్తా, ఉపాధ్యక్షులు ఆకుల రాజయ్య, ప్రధాన ఆచార్యులు పొలసాని సుధాకర్ రావు, శ్రీ సరస్వతి శిశు మందిర్ సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రబంధకారిణి అధ్యక్షులు శీలం శ్రీనివాస్, సంపెల్లి సంపత్ రావు తదితరులు కలిశారు



## రైతులకిచ్చిన హామీలు అమలు చేయాలని తహసీల్దారుకు వినతి

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 8(నినాదం న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బిజెపి ఆధ్వర్యంలో వైరా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసరావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో ఆరు మాయ మాటల తో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కూడా మోసం చేసిందని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన అర్హులైన ప్రతి రైతుకి ఎటువంటి ఆంక్షలు లేని రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఆరు నెలలు గడిచిన ఇంతవరకు రెండు లక్షల రుణమాఫీని చేయక పోవడం బాధాకరమని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు పైబడిన కానీ ఇంతవరకు ఎలాంటి కార్యాచరణ లేదని రైతు భరోసా పేరుతో ఇచ్చి నా హామీని వెంటనే నెరవేర్చాలని అన్నారు. టౌన్ అధ్యక్షులు ఏలే భద్రయ్య, రూరల్ మండల అధ్యక్షులు కోసూరి గోపాలకృష్ణ, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు ఏపూరి శ్రీనివాస్ . మనుబోలు వెంకటకృష్ణ. నల్లమోతు కోటిరెడ్డి. బత్తుల పుల్లయ్య . రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రజావాణిలో 38 ఫిర్యాదులు

**మిర్యాలగూడ, జూలై 8:-(నినాదం న్యూస్ )**
ప్రజావాణి కార్యక్రమంలో మిర్యాలగూడ మండలం పరిషత్ లో సోమవారం 38 దరఖాస్తులు వచ్చినాయని ప్రత్యేక అధికారి డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి తెలిపారు. అందులో పింఛన్లకు సంబంధించినవి మండల పరిషత్ కు 26, భూములకు సంబంధించిన దరఖాస్తులు తహసీల్దార్ కు 12 ఫిర్యాదులు వచ్చాయని సంబంధిత అధికారులకు పరిష్కారానికై పంపించామని తెలిపారు. ఎంపీడీఓ శేషగిరి శర్మ, తహసీల్దార్ ఎన్. హరిబాబు, ఎంఎఓ గుర్రం సరిత పాల్గొన్నారు.



# లింకు రోడ్లతో ట్రాఫిక్ సమస్యను తగ్గించవచ్చు

### - ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూలై 6 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 - జగద్గిరి గుట్ట డివిజన్ పరిధి భూదేవి హిల్స్‌లో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పర్యటించారు. ఈ సంధర్భంగా స్థానికులు భూదేవి హిల్స్ హై టెన్షన్ లైన్ మీదుగా నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని, భూదేవి హిల్స్, లెనిన్ నగర్‌లలో మిగిలిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు, విద్యుత్ లైన్ మరమ్మత్తు పనులను చేపట్టాలని ఎమ్మెల్యే ను కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ జగద్గిరి గుట్ట ప్రజలకు భూదేవి హిల్స్ మీదుగా నూతన రోడ్డు నిర్మాణం చేపట్టడం ద్వారా కూకట్పల్లికి వెళ్లే రహదారిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు అధికారులు వెంటనే వ్యయ ప్రణాళికలు రూపొందించి వీలైనంత త్వరగా పనులను చేపట్టి ప్రజలకు వినియోగంలోకి తేవడంతో పాటు, కాలనీలోనీ విద్యుత్ లైన్ మరమ్మత్తు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు ఎత్తరి మారయ్య, విఠల్ ముదిరాజ్, కృష్ణ, సోమయ్య, కె.వి.రాజు, అయోధ్య, యువ నాయకులు జైహింద్, తారా సింగ్, దాసు, మల్లాచారి, త్రివేణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

---

రాజశేఖరా ఏందయా

# కాంగ్రెస్‌లో వర్గ పోరు

### - రెండుగా రాజశేఖర్ జయంతి వేడుకలు



**కారేపల్లి జులై 08 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ మండల పార్టీలో రెండు వర్గాల విభేదాలు ఆయా పార్టీల కార్యక్రమాలు జరిగినప్పుడు బయటపడుతున్నాయి. దీనికి నిదర్శనమే కారేపల్లి మండల కేంద్రంలోని సినిమా హాల్ సెంటర్లో సోమవారం మాజీ ముఖ్యమంత్రి దిగవంత రాజశేఖరరెడ్డి జయంతి వేడుకల్లో భాగంగా జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, నాయకులు మల్లెల నాగేశ్వరరావు, యాకూబ్ అలీ, ఆదేర్ల రాములు, శంషుద్దీన్, బోడ సెట్ రామ్, సంతూ నాయక్, మల్లేష్, తొగర శ్రీను ల ఆధ్వర్యంలో కొంతమంది నాయకులు సినిమా హాల్ సెంటర్లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. కొద్దిసేపటి తర్వాత ఇదే విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి టోనీ, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ పోలగాని శ్రీనివాస్,నాయకులు భీముడు నాయక్, ఈసాల నాగేశ్వరరావు, ఎండి అనీఫ్,మేదరి రాజా, భూక్య రంజిత్, మాజీ సర్పంచి కేలోత స్వప్న ల ఆధ్వర్యంలో మరోసారి వేడుక జరిపారు. రెండు వర్గాలుగా జరుగుతున్న కార్యక్రమాన్ని చూసి కారేపల్లి ప్రజలు నివ్వర పోయారు. పది సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి మెలిసి ఉండక వర్గాలుగా విభేదాలు సృష్టించుకునేలా కార్యక్రమాలు నిర్వహిస్తుండట ంతో ఈ వర్గ విభేదాలు రాబోయే రోజుల్లో ఏ దారి తీస్తాయని మండల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



# వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఐక్యత అభివృద్ధికి సోపానం

### - కార్పొరేటర్ బిజెపి నాయకులు రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్, జూలై 8 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం న్యూ లాల్ బహదూర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి కాలనీ పెద్ద బిజెపి నాయకులు 125 డివిజన్ గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఐక్యత అభివృద్ధికి సోపానం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు బ్రహ్మం, నరసయ్య, జగన్ గౌడ్, ఎన్నికైన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు కార్పొరేటర్ సూచన మేరకు వినూత్నంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎన్ ఎల్ బి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఆకుల ప్రభాకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా బాలస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా జమ్ముల తులసి రామ్, ఉపాధ్యక్షులుగా జి రమేష్, గడ్డమీది భరత్ కుమార్ కురుమ, ఉమా శంకర్, అనీల్ కుమార్ షిండే, సంయుక్త కోశాధికారిగా పవన్ కుమార్, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ గా యాదవ్ రెడ్డి, నరసింహా, సుధాకర్ రెడ్డి, సాయి రెడ్డి, బాడీ మెంబర్లు అందరూ కాలనీ నియమాలకు కట్టుబడి ఉంటామని అనవసరమైన విషయాల లో తలదూర్చమని సమయాన్ని కేటాయిస్తామని రావుల శేషగిరి సమక్షంలో పోచమ్మ, ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు బస్తీ వాసులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్వచ్ఛందంగా రోడ్డు మరమ్మతులు

### - హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు

**చెవెళ్ల జులై 08(నినాదం న్యూస్):-**
రోడ్డు మార్గం బాగాలేక నిత్యం రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటానికి చూసి చలించి సొంత డబ్బులతో రావులపల్లి మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్ మరమ్మతులు చేయించారు. చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామం నుండి 'ఎలుకగూడెం 'వరకు వెళ్లే రహదారి ముసలమ్మ వాగు వద్ద వాగు దాటడానికి ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు.అదేవిధంగా రావులపల్లి నుండి' ఎలుక గూడెం 'మరియు 'పెద్ద మంగళారం 'మొయినాబాద్' వెళ్లే గ్రామ 'ప్రజలకు రైతులకు' ఇతర గ్రామాల నుంచి వచ్చే వారికి రాకపోకడలకు సమస్య ఎదురయింది.గ్రామ రైతుల విన్నపం ' మేరకు 'వాగులో గుమ్ములు 'రావులపల్లి "మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్ "తమ సొంత డబ్బుతో 'ఎలుకగూడెం' వాగు వరకు రోడ్డుకు ఇరువైపులాఉన్న చెట్లను తొలగించారు. గ్రామ ప్రజల విన్నపం మేరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి , మరమ్మతులు చేయించినందుకు ఇరు గ్రామాల రైతులు ప్రజలు హర్షం వ్యక్తం చేశార. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవ చేయడానికి ఎల్లప్పుడూ తాను ముందు ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో 'గ్రామ పెద్దలు' 'గ్రామ నాయకులు' గ్రామ యువకులు 'రైతులు' తదితరులు పాల్గొన్నారు.



# కక్ష సాధింపు సరికాదు

### - పోలీస్ కమిషనర్‌కు ముస్లిం సోదరులు వినతి పత్రం

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 8(నినాదం న్యూస్)**
కక్ష్యపూరితంగా కొందరు వ్యవహరించడం వల్లనే అఫ్జల్ హసన్ ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డారు. యూనియన్ లోని కొందరు అగ్రనేతల ఒత్తిడి మేరకే పోలీసులు, కొంతమంది ఒత్తిడి చేయడం వల్లే మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డారని మైనార్టీ సోదరులు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ అయి ఉండి ఒక యూనియన్ కు అధ్యక్షుడుగా ఉన్నటువంటి మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిపై కావాలని కక్షపూరితంగా రాజకీయ కుట్రతోనే పలు విధాలుగా తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, నిజంగా అబ్దుల్ హసన్ తప్పు చేసి ఉంటే వాటిని సరిదిద్దు ఎందుకు చట్టాలు న్యాయస్థానం ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. పల్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అబ్దుల్ హసన్‌ను పరామర్శించిన అనంతరం వారి కుటుంబ సభ్యులతో బి. అర్ ఎస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్ మాట్లాడారు. అఫ్జల్ హసన్‌కు ముస్లిం సమాజం అండగా ఉంటుందని ఆయన అన్నారు. తనపై ఉదేశపూర్వకంగా కేసులు బనాయించి మానసికంగా వేధిస్తుండడంతో దిక్కు తోచని స్థితిలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి, ఖమ్మం వైరా రోడ్ పల్స్ హాస్పిటల్ నందు వైద్య సేవలు పొందుతున్న మైనార్టీ సోదరుడు టి ఎన్జీవో స్అధ్యక్షుడు అఫ్జల్ హసన్ గారికి బాసటగా నిలుస్తూ.. ఖమ్మం నియోజవర్గంలోని వివిధ మైనార్టీ సోదరులు ధైర్యం చెప్పే దిశగా వారిని పరామర్శించిన వివిధ మైనార్టీ సోదరుల అనంతరం మీడియా మిత్రులతో మాటా ్లడుతూ మైనార్టీ సోదరులు మాట్లాడుతూ తమ సామా జిక వర్గానికి సంబంధించిన వ్యక్తిపై ఉద్దేశపూర్వకంగా కేసులు బనాయించడం సరైన పద్ధతి కాదని, కక్ష సాధింపులతో అధికార పార్టీ నేతలు సమాజానికి ఏం నేర్పాలనుకుంటున్నారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని, ఇకనైనా తీరును మార్చుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, భవిష్యత్తులో ఇటువంటి పరిణామాలు పునరావృతం అయితే ముస్లింల ఐక్యతను చాటుతూ తీవ్రంగా ప్రతిఘటిస్తాం అని వారు హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగి అఫ్జల్ హసన్ పై జరుగుతున్న కక్ష సాధింపులను దృష్టిలో పెట్టుకొని వారి కుటుంబానికి వారికి ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని కమిషనర్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు, వివిధ పార్టీల నాయకులు, ముస్లిం సమాజం ఐక్యతను చాటే దిశగా టి ఎన్జీవో స్అధ్యక్షుడు అఫ్జల్ హసన్ కి బాసటగా నిలుస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

**- కొలను శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు అభిమానుల మధ్య ఉత్సవాలు**
**- వైయస్సార్ విగ్రహము, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన కొలను శ్రీనివాస్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, జులై 8 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జన్మదిన వేడుకలు పార్టీ ముఖ్య నేతలు అభిమానులు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మొదటిగా బస్టాండ్ (అభయ ఆంజనేయస్వామి దేవాలయం) నందు రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి కొలన్ శ్రీనివాస్ రెడ్డి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజీవ్ గృహకల్ప లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి జిందాబాద్ వైయస్ఆర్, జోహార్, జోహార్ అంటూ నినాదాలు చేశారు. ప్రగతినగర్ లో వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన పరిపాలనను ప్రజోపయోగ పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో జూలకంటి లక్ష్మారెడ్డి, కొలన్ జనార్దన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కృష్ణంరాజు, మామిళ్ళపల్లి శ్రీనివాస్, పరమ రాజు, లింగాల గంగాధర్, కొలన్ లక్ష్మారెడ్డి, సత్తిరెడ్డి, రాము యాదవ్, ప్రవీణ్, శ్రీశైలం యాదవ్, ప్రేమ్ కుమార్, రామచంద్రనాయక్, ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, లక్ష్మణ్, క్రాంతి, బిక్షపతి, రమేష్, శ్రీనివాసరాజు (మీసాల రాజు),మనీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వైయస్సార్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకల సందర్భంగా సతీష్ రెడ్డి, వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. అందులో భాగంగా హౌసింగ్ బోర్డు, టెంపుల్ బస్టాండ్ వద్ద వైయస్సార్ విగ్రహానికి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో జూలకంటి లక్ష్మారెడ్డి,మధుసూదన్ రెడ్డి,పంగా శ్రీని వాస్, టేకుల ప్రవీణ్, సత్తిరెడ్డి, శ్రీశైలం యాదవ్, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్ రాజు (మీసాల రాజు), మామిళ్ళపల్లి శ్రీనివాస్,వర్మరాజు,క్రాంతి పాల్గొన్నారు.




# పేదల గుండెచప్పుడు " వైఎస్ రాజశేఖరుడు"

**- ఘనంగా 75 వ జయంతి వేడుకలు**
**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**చేవెళ్ల జులై 08 (నినాదం న్యూస్ ):-**
పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత మహా మనిషి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ 75వ జయంతిని పురస్కరించుకొని, పట్టణ కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ 108, 104, ఫీజు రియంబర్స్మెంట్, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ, కరెంటు పేదలకు భూ పంపిణీ మహిళా సంఘాలకు రుణాలు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇందిరమ్మ ఇల్లు, రూపాయి కి బియ్యం పంపిణీ ఇలా అనేక సంక్షేమ పథకాలకు ప్రాణం పోసిన మహోన్నత వ్యక్తి, వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, ఆయన సేవలను కొనియా డారు. పేద బడుగు బలహీన వర్గాలకు,వైఎస్ఆర్ అమలు చేసిన అనేక సంక్షేమాభివృద్ధి పథకాలు పేదలకు ఎంతో మేలు చేశాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి,టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి. శ్రీనివాస్ గౌడ్,ఎంపీటీసీ గుండాల రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు,మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, నాయకులు ప్రభాకర్, జనార్దన్, మాణిక్యం,నరేందర్, అనీఫ్ తదితరులు ఉన్నారు.

**ప్రజాకలలను ముందు తరాలకు అందించటమే**

# నిసార్‌కు నిజమైన నివాళి

**- ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు౹ కురిమిద్ధ శ్రీనివాస్**



**కుత్బుల్లాపూర్, జులై 8 (నినాదం న్యూస్)**
ప్రజా వాగ్గేయకారుడు నిసార్ 4వ వర్ధంతిని ఆరుట్ల రామచంద్రారెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ప్రజానాట్యమండలి అధ్యక్షులు కురిమిద్ధ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రజానాట్యమండలి అధ్యక్షులు కురిమిద్ధ శ్రీనివాస్,శాంతి సంఘం నాయకులు కిషన్ రావు,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు బైరాగి మోహన్,రాష్ట్ర సిపిఐ నాయకులు ఏసురత్నాం,మండల కార్యదర్శి ఉమా మహేష్,తెలంగాణ ఉద్యమ కళాకారుడు మాపల్లె శంకర్,స్థానిక నాయకులు రషీద్,లు పాల్గొని నిషా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నిసార్ నేడు మన మధ్యలో లేక పోయినా వారి సాహిత్యం ఎల్లవేళలా మనకు దిక్సూచి లా వుంటుందని పేర్కొన్నారు. నిసార్ ఒక నిస్వార్థ ప్రజాసమస్యలపై తన కలాన్ని ఎక్కుపెట్టిన కవి,సమాజంలో ప్రతి ఒక్క వృత్తిలో ఉన్న సమస్యలను తన కలం ద్వారా తెలిపిన ఒక సర్వసాధారణమైన భాషలో ప్రతి ఒక్కరికీ అర్థమయ్యే విధంగా ఉం టుంది. నిసార్ తలచిన కులమత విద్వేషాలు లేని దేశంగా పేరు ప్రఖ్యాతులు పొందాలని నిస్వార్ కన్న కలలు నిజం చేయాలని సూచించారు. ప్రజల ఆస్తులను రక్షణ ఉండాలని,ప్రపంచ శాంతికి నిరతం పయనించిన తన కలానికి, గలానికి నిజమైన నివాళి ఇవ్వాలంటే వారి ఆశయాలను ముందు తరాలకు అందించటమే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదశి ప్రమీల,మండల కార్యదర్శి భాస్కర్,కృష్ణ,క్రాంతి కలా బృందం అధ్యక్షులు వెంకటా చారి,నాయకులు రాములు, బాబు, వంగరి సినివాస్,యాకుబ్, నర్స య్య, సహదేవ్ రెడ్డి,హరినాథ్ రావు,సుధాకర్ గౌడ్, రాంచంద్రారెడ్డి,ఇమామ్, మహిళా సమాఖ్య అధ్యక్షులు హైమావతి, సైదమ్మ, బాపిరాజు, రాములు, సామ్యూల్, ముసలయ్య, తదితరులు సుమారు రెండొందల మంది నిసార్ అభిమానులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే కుటుంబ స్థితిగతులు మారుతాయి

**ఎమ్మెల్యే కె.పి. వివేకానంద**



**కుత్బుల్లాపూర్, జులై 8 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 - సూరారం డివిజన్ అంబేద్కర్ ఎస్సీ మహిళా కమ్యూనిటీ హాల్ నందు స్వయం శక్తి గాజులరామారం పట్టణ మహిళా ఫెడరేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ సెంటర్ ను ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై చల్ చల్ చల్ చాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికారతతోనే దేశం, రాష్ట్రం, కుటుంబం పురోగతి సాధిస్తుందన్నారు. మహిళలంతా ఐకమత్యంగా ఉండి ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను అందరికీ తెలియజేస్తూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ఎర్వ శంకరయ్య, దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు భాస్కర్, మద్దెల సత్యనారాయణ, ప్రశాంత్, మహిళా సంఘం నాయకురాలు దేవ కరుణ, సంధ్య, షబానా, భ్రమరాంబ, అరుణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

**- పలువురికి గాయాలు**



**కొల్చారం జూన్ 8( నినాదం న్యూస్)**
మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని పోతంశెట్టిపల్లి శివారులోని టీ జక్షన్ వద్ద బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం నాడు చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఉదయం 9 గంటలకు భాజ మరియ భర్త రమేష్ (21) కూలి పనిచేస్తున్నాడు. నర్స్కెడ్ గ్రామమంలో ఆదివారం సాయంత్రం అందాల ఐదు గంటలకు పోతన శెట్టిపల్లి గ్రామంలో తన బంధువుల దావత్‌కు వెళ్లాడు. దావతు ముగించుకొని అదే రోజు రాత్రి 11 45 నిమిషాలకు మెదక్ వెళుతుండగా మార్గమధ్యలో ఏడుపాయల టీ జంక్షన్ దగ్గర గల హర్షిత రెస్టారెంట్ దగ్గరకు రాగానే రమేష్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి అదుపుతప్పి పడిపోగా అతనికి తలకు తీవ్రత గాయమైనది. వెనకాల కూర్చున్న విజయకాంత్‌కు కుడి కాలుకు, ముఖంపై బలమైన గాయాలు అయితే మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ రమేష్ 12 :45 నిమిషాలకు మరణించినాడు ఇది భార్య ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ దర్యాప్తు చేయనిది.

## నూతన సిఐకి శుభాకాంక్షలు

**చేవెళ్ల జులై 08(నినాదం న్యూస్):-**
చేవెళ్ల నూతన సిఐగా భూపాల్ శ్రీధర్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా, చేవెళ్ల ఏబీవీపీ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లిచేవెళ్ల నగర కార్యదర్శి మహిపాల్‌లి, శివ, ప్రదీప్, రాఘవేంద్ర, సందీప్ పాల్గొన్నారు.



# నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్**

**చేవెళ్ల జులై 08 (నినాదం న్యూస్):-**

ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేయాలనీ సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణ కేంద్రంలో ని ఆర్డిఓ ఆఫీస్ ముందు భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో ఇండ్ల పట్టాల పంపిణీ కోసం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల మండల కేంద్రంలోని 75వ సర్వే నెంబర్ లో గత 16 నెలలుగా ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని. కానీ గుడిసెలు వేసుకున్న వారికి కనీస వసతులు నీళ్లు, కరెంటు వంటి వసతులు కల్పించడం లేదని, గుడిసెలు వేసుకున్న గుడిసెలకు ప్రభుత్వం వెంటనే స్పందించి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మంచినీరు కరెంటు మొబైల్ టాయిలెట్స్ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే రామస్వామి ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం జిల్లా ఏఐటియుసి కార్యదర్శి వడ్ల సత్యనారాయణ బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య మొయినాబాద్ మండల కార్యదర్శి శ్రీనివాస్ శంకర్ పల్లి మండల కార్యదర్శి సుధీర్ చేవెళ్ల మండల సహాయ కార్యదర్శి ఎం డి మక్బూల్ డాక్టర్ శౌరీలు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ ప్రధాన కార్యదర్శి శివయ్య రఘు నారాయణ మధు లత విజయమ్మ జయమ్మ ఆనందం యాదగిరి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**- పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు**

**- జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి**

**జమ్మికుంట, జులై 8 (నినాదం న్యూస్)**

జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామంలో ఆదివారం రాత్రి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తు ఉండగా ఆటో ట్రాలీలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి సుమారు పదకొండున్నర గంటల ప్రాంతంలో హెడ్ కానిస్టేబుల్ సదానందం హెూం గార్డులు రవీందర్ విజేందర్ బిజిగిరి షరీఫ్ గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమా నాస్పదంగా కనిపించిన ఆటో ట్రాలీ నీ వీరు ఆపి తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆటో డ్రైవర్ నేకమల్ల స్వర్ణాకర్ ను విచారించగా జమ్మి కుంట పట్టణంలోని మో త్కులగూడెం గ్రామానికి చెందిన తూర్పాటి సాయిలు అనే వ్యక్తి ఆదేశాల మేరకు బిజిగిరి షరీఫ్ గ్రామంలో పిడిఎస్ బిర్యాని ట్రాలీలో నింపుకొని అక్రమంగా తరలిస్తున్నానని డ్రైవర్ చెప్పిన వివరాల ప్రకారం తూర్పాటి సాయిలు పై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ప్రస్తుతం ట్రాలీ బియ్యంతో సహా జమ్మి కుంట పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని తెలిపారు.



# ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా ?

**- ప్రమాదకరంగా విద్యుత్ తీగలు - తిరిగి చూడని విద్యుత్ శాఖ అధికారులు**

**చేవెళ్ల జులై 08 (నినాదం న్యూస్):**

విద్యుత్ అధికారులు ప్రమాదం జరిగితే కానీ స్పందించరా? ప్రజలు వాపోతున్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో ని ప్రహరీ గోడ ప్రాంగణం మీదుగా షాబాద్స సబ్ స్టేషన్ కు వెళ్లే 33 కేవీ కరెంటు తీగలు ప్రమాదాన్ని పొంచి ఉన్నాయి. అసలే వర్షాకాలం ఎంతో అప్రమత్తంగా ఉండవలసిన విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు మండపడుతున్నారు.

**చేవెళ్ల నుంచి షాబాద్ సబ్ స్టేషన్ వచ్చే 33 కెవి తీగలు**

వైర్లు తాసిల్దారు కార్యాలయం ప్రహరీ గోడ లో ఉన్న భారీ వృక్షం మీదుగా సబ్ స్టేషన్కు వెళ్లాల్సి ఉంది, అయితే అందులో రెండు వైర్లు పూర్తిగా దెబ్బతిని రెండు పురిల మీదనే ఉన్నాయని,అది గమనించిన స్థానిక ప్రజలు పలుమార్లు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చిన స్పందించడం లేదని అంటున్నారు. ఇదివరకే చాలాసార్లు చెట్ల కొమ్మల తాకిడికి కరెంటుకు అంతరాయం కలుగుతుందని, కరెంటు తీగలు చెట్టు కొమ్మకు తగులుకొని కొమ్మలు తగలబడిపోయాయని, చెబుతున్నారు. విద్యుత్ అధికారులు సకాలంలో స్పందించి ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకుంటే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు.



**చర్యలు తీసుకుంటాం**

**- శంకర్ నాయక్**

మాట్లాడుతూ విద్యుత్తుకు సంబంధించి ఏలాంటి ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తామని, సమస్యాత్మక ప్రాంతాలు ఎక్కడైనా ఉన్నా ప్రజలు సమాచారం ఇవ్వాలని ఇలాంటి సమస్యలు ఎదురవకుండా విద్యుత్కు అంతరాయం కలవకుండా అన్ని చర్యలు తీసుకుంటాం.



## ఘనంగా యాదాద్రి ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ 3వ వార్షికోత్సవ వేడుకలు

**ఎల్బీనగర్ నినాదం ప్రతినిధి :**

యాదాద్రి ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ 3వ వార్షికోత్సవ వేడుకలు ఇంజాపూర్ లోని వి ఎంఆర్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్ ముఖ్య అతిధి గా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రెండు సంవత్సరల పాటు విజయవంతంగా నడుపుకొని సంతోషం గా నిర్వహిస్తున్నామని ఈ సంస్థ కి ఎంతోగాను కృషి చేస్తూ ముందు కు నడిపిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి లాగే కష్ట పడుతూ కంపెనీ ని మరింత ముందుకు నడిపించాలని కోరారు

## సిఐని సన్మానించిన సిపిఐ నాయకులు



**చేవెళ్ల జులై 08 (నినాదం న్యూస్):-**

చేవెళ్ల నూతన సీఐ భూపాల్ శ్రీధర్ గారిని సిపిఐ చేవెళ్ల నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యరామస్వామి ప్రభులింగం సాయిలు వారి మిత్రబృందం పాల్గొన్నారు.

## రాష్ట్ర చీఫ్ సెక్రెటరీని చింపుల సత్యనారాయణ రెడ్డి

**చేవెళ్ల జులై 08 (నినాదం న్యూస్):-**

తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ శాంత కుమారిని రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.



## పాత్రికేయుని కుటుంబానికి సానుభూతి

**చేవెళ్ల జులై 08( నినాదం న్యూస్):-**

సీనియర్ పాత్రికేయులు వార్త వెంకటేష్,సతీమణి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న, బీఆర్ఎస్ యువనేత కార్తిక్ రెడ్డి సోమవారం వారి కుటుంబ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, అబ్దుల్ గని నాయకులు ఉన్నారు.



# నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

- పదవులు నాకు కొత్త కాదు, అప్పుడైనా, ఇప్పుడైనా, ఎప్పుడైనా, ఒకేలా ఉంటా
- ప్రజలకు ఎంపీలా కాకుండా, కార్పొరేటర్ లా పని చేస్తా, అందుబాటులో ఉంటా
- మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్





**మల్కాజిగిరి, జులై 8(నినాదం న్యూస్)**

మల్కాజిగిరి బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ మల్కాజిగిరి ఎంపీగా గెలిచిన తర్వాత మొదటిసారిగా మల్కాజిగిరికీ వచ్చిన సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీ సాయి గార్డెన్స్ లో సోమవారం బిజెపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలోఈటెలను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజిగిరి లోని ప్రతి కాలనీకి, ప్రతి బస్తీకి తానే వస్తానని, తనకు ఓటు వేసి గెలిపించిన మల్కాజిగిరి ప్రజల రుణం తీర్చుకుంటానని, ప్రజలకు కార్పొరేటర్ ఎలాగైతే కాలనీలలో, బస్తీలలో తిరుగుతాడో అలాగే నేను కూడా మీ వద్దకు వస్తానని తెలియజేశారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయడానికి కృషి చేస్తానని భరోసా ను కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డీఎస్ మల్లారెడ్డి, ఆర్కె శ్రీను, గొల్లి మధుసూదన్ రెడ్డి, బీజేపీ కన్వీనర్ డీఎన్ వెంకటేష్, మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్, వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, భాను ప్రసాద్, బాల్ లింగం, వీకే మహేష్, వాసంశెట్టి శ్రీనివాస్, శ్రీనివాస్ ముదిరాజ్, నరహరి, తేజ, గణేష్ ముదిరాజ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

# గంజాయి నిందితులు అరెస్ట్



- ఏడుగురి నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- రెండు కేజీల 250 గ్రాముల గంజాయి స్వాధీనం

**కోదాడ,జూలై 8 (నినాదం న్యూస్):**

గంజాయి తాగుడికి బానిసై తాగడంతోపాటు అమ్ముతున్న నిందితులను, కొనుగోలు చేస్తున్న నిందితులను అదుపులోకి తీసుకొనగా మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం...జింజూరీ సింహాద్రి (సందీప్), ఓబులోజు అరవింద్ , పరారీలో ఉన్న సుజిత్, ఏసుబాబు లకు గంజాయి తాగడంతో పాటు అమ్మడం అలవాటు ఉన్నది .వీరు నలుగురు కలసి ఒడిస్సా రాష్ట్రం పుస్పలంక వెళ్ళగా కొద్ది దూరంలో జింజూరీ సింహాద్రి, ఓబులోజు అరవింద్ ను ఉంచి సుజిత్, ఏసుబాబు కలిసి వెళ్ళి 5 కిలోల గంజాయిని కొనుగోలు చేసారు. 2½ కిలోల గంజాయిని సింహాద్రి, అరవింద్ కు ఇచ్చి మిగతా 2½ కిలోల గంజాయిని సుజిత్ ఏసుబాబు తీసుకొని వెళ్ళినారు. సింహాద్రి, అరవింద్ కలసి అందులో కొంత గంజాయి తాగి మిగతా గంజాయిని ఎక్కువ రేటుకు అమ్మడానికి కోదాడ వచ్చి కోదాడ ఎన్ హెచ్ 65 రోడ్ వెంట గల గోల్డెన్ సిటీ 2 వెంచర్ నందు సింకోజు అఖిల్, గంటా మోసెస్, జిల్లెల రాంబాబు, శ్రీనాద్, తాళ్ళూరి సంజయ్ లకు అమ్ముచుండగా పోలీసులు మాటు వేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 2¼ కిలోల గంజాయిని స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఇట్టి గంజాయి విలువ సుమారుగా రూ 10,000/-రూపాయల వరకు ఉంటుంది. ఇట్టి ఏడుగురు నేరస్తులను మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చడం జరుగుతుంది.ఇట్టి స్పెషల్ టాస్క్ లో టి, రాము ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు కోదాడ టౌన్, ఏ.రంజిత్ రెడ్డి యస్.ఐ. కోదాడ టౌన్ మరియు పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీను, కానిస్టేబుల్స్ యల్లారెడ్డి, సతీష్, యాకూబ్, బుడిగ నాగేశ్వర్ రావు లు పాల్గొన్నారు. గంజాయి ముఠాను అరెస్టు చేసిన పోలీసులను డిఎస్పి శ్రీధర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

---

# కేజీబీవీలను డీఈఓ ఆకస్మిక తనిఖీ

**కేసముద్రం, జూలై 8 (నినాదం న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి రామారావు సోమవారం మండలంలోని కాట్రపల్లి జడ్పీ హైస్కూల్, కేజీబీవీ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈఓ రామారావు ఉపాధ్యాయు లతో మాట్లాడుతూ..టెన్త్ క్లాస్ గ్రేడింగ్ ని చార్ట్ పై రాసి తరగతి గదిలో ప్రదర్శించా లని,బేస్ లైన్ టెస్ట్ నిర్వహించాలని,2023-24 విద్యా సంవత్సరం టెన్త్ క్లాస్ వార్షిక ఫలితాలను ప్రదర్శించాలన్నారు. దీంతోపాటు యూనిఫాం, టెక్స్ట్ బుక్స్,నోట్ బుక్స్ సంబంధించి వివరణ తీసుకున్నారు.సబ్జెక్టుల వారిగా పిల్లల ప్రదర్శనని పెంపొందించే విధంగా 2024-25 సంవత్సరంలో 100 శాతం ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.పాఠశాలకు సంబంధించి పరిసరాలను, నీటి ట్యాంకు, మరుగు దొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండాలని ప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయులకు సూచించారు.

అదేవిధంగా టెన్త్ క్లాస్ తరగతి గదిలోకి వెళ్లి పిల్లలను తెలుగుకు, ఆంగ్లమునకు సంబంధించిన సామర్థ్యాలను డిఈఓ రామారావు పరీక్షించారు. మరల పాఠశాలని సందర్శిస్తానని ,విద్యార్థుల సామర్థ్యాలు మెరుగు పడాలని ఉపాధ్యాయు లను డిఇఓ హెచ్చరించారు. విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అవసరమైతే పీఎస్ ఉపాధ్యాయుల సహాయం సైతం తీసుకోవాలని డీఈవో రామారావు తెలిపారు. అనంతరం డిఈఓ రామారావు కేజీబీవీ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా డీఈవో పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి లక్ష్యసాధనకు కృషి చేయాలని తెలిపారు. బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, పదవ తరగతి వార్షిక ఫలితాలలో జిపిఏ 10/10 సాధించాలని, బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు వచ్చే విధంగా చదవాలని అన్నారు.సీఆర్టీ లు నూతన బోధనా పద్ధతులను అలవర్చుకొని విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని డిఈఓ రామారావు తెలిపారు. ఆయా కార్యక్రమాలలో డీఈఓ రామారావు వెంట జీసీడీఓ విజయ కుమారి, ఎంఈఓ శ్రీదేవి, ఏఎంఓ ఆజాద్ చంద్రశేఖర్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు పాల్గొన్నారు.



---

# బాధితులకు సత్వర న్యాయం అందేలా పనిచేయాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే
- ప్రజా దివాస్ కార్యక్రమంలో 19 ఫిర్యాదులు స్వీకరణ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 08 నినాదం న్యూస్**

ప్రజలకు సత్వర న్యాయం అందేలా పోలిసు అధికారులు, సిబ్బంది పనితీరు ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 19 పిటిషన్లు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఎస్పి ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. ప్రజా దివాస్ ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో రిపోర్ట్ అందించాలని ఎస్పి పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూడాలన్నారు.

## ప్రజావాణిలో 91 దరఖాస్తుల స్వీకరణ



**చింతపల్లి, జూలై 8 ( నినాదం న్యూస్)**

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 91 ధరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించినట్లు ఎంపీడీవో సుజాత తెలిపారు. వీటిలో రెవెన్యూ కు సంబంధించి 53, మండల పరిషత్ 36, ఇరిగేషన్ 1, పోలీసు స్టేషన్ కు సంబంధించి ఒకటి ఒకటి చొప్పున మొత్తం 91 దరఖాస్తులను స్వీకరించినట్లు ఆమె తెలిపారు ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులను ఆయా శాఖలకు పంపించినట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయకుమార్, ఆర్ఐ యాదయ్య, వివిధ శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు .

## తాళ్లపూసపల్లి సబ్ స్టేషన్ ట్రాన్స్ ఫార్మర్స్ ఛార్జ్ పరిశీలన

**కేసముద్రం,జూలై 8, నినాదం న్యూస్**

తాళ్లపూసపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్ ను త్వరలో ప్రారంభించనున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు సోమవారం సబ్ స్టేషన్ లోని వివిధ పరికరాలను చెక్ చేయడానికి టెక్నికల్ గా ట్రాన్స్ ఫార్మర్స్ ను చార్జ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.సదర్ లాల్, కన్స్ట్రక్షన్ సీఈ ఎస్.ఎన్ గుప్త, ఎస్.ఈ జె.నరేష్,డీఈలు పి. విజయ్,హార్జీ, మధుసూదన్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,సీనియర్ నాయకులు రావుల రవి చందర్ రెడ్డి,సివిల్, కన్స్ట్రక్షన్ డీఈలు, ఏఈలు,ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

